## 6

# ఖైదు చేయుట

## మత్తయి 26:47-56; మార్కు 14:43-52; లూకా 22:47-53; యోహాను 18:2-12

*"ఆయన ఇంకను మాటలాడుచుండగా పండ్రెండు మందిలో ఒకడగు యూదా వచ్చెను. వానితోకూడ బహు జనసమూహము కత్తులు గుదియలు పట్టుకొని ప్రధానయాజకులయొద్దనుండియు ప్రజల పెద్దలయొద్దనుండియు వచ్చెను" (మత్తయి 26:47).*

యేసు ఎక్కడ ఉండునో యూదాకి తెలుసు. ఆయన యొద్దకు తీసుకెళ్ళతానని యూదుల నాయకులకు అతడు చెప్పాడు. యేసు ప్రార్థన చేయుచుండునని అతనికి తెలుసు – కాని అతడు యేసుని ఎరుగడు!

మనకు యేసును గూర్చి తెలుసు, కాని నిజముగా మనం ఆయనను ఎరుగుదుమా? యూదా ఎలా యేసును ఎరుగలేకపోయెను? మనం ఆయనను ఎరుగకుండా ఎలా ఉండగలం? మనలో ఈలాంటి పొంచియుండే ఒక "యూదా" ఉన్నాడా? మనము మత్తయి 26, మార్కు 14, లూకా 22 మరియు యోహాను 18లను జాగ్రత్తగా చదవాలి.

యూదాచే నడిపించబడిన గుంపు చేరుకొన్నది. ఒక గుంపులోని మనుష్యులు వారి వ్యక్తిగత హోదాను కోల్పోతారు. ద్వేషం ఆలోచనను తిరస్కరిస్తుంది. సాయుధ గుంపు భీతిచెందియుంది – యేసు మరణం గూర్చి భయం కలిగియుంది. యేసు లాజరును సమాధినుండి లేపడాన్ని వారు తిరస్కరించలేదు లేదా అనుమానించలేదు. నిజానికి, వారు లాజరును కూడా చంపాలని ఆలోచన చేసారు (యోహాను 12:10). యూదా వారికి పరిస్కారముగా తోచాడు; ఆయనను వెంబడించే జనసమూహములు ఆయన చుట్టులేనప్పుడు యేసును కనుగొనుటకు వారికి యూదా అవకాశము కలిగించాడు (మత్తయి 26:14–16; మార్కు 14:10, 11; లూకా 22:3–5).

ఎంత ఆశ్చర్యం ఇది! ఆయుధాలు ధరించిన వందలమంది సైనికులు నిరాయుధుడైన ఒక్క ప్రవక్తని అరస్టు చేయుటకు వచ్చారు. యేసు లేచి బహిరంగంగానే, "నేను ఇక్కడ ఉన్నానని" చెప్పాడు, మరియు వారు వెనుకకు తగ్గి నేలమీద పడిరి! (చూడు యోహాను 18:3–6.)

ఈ గుంపును యూదా యేసువద్దకు నడిపించాడు. అప్పుడుకూడ అతను యేసును "బోధకుడా" అని పిలిచాడు (మత్తయి 26:49). అప్పటికి యేసు అతనిని "స్నేహితుడ

ా" అని పిలిచాడు (మత్తయి 26:50). ఇది అపహాస్యమా? బహుశా కాకపోవచ్చు. ఇది యూదా శోకానికి తోడ్పడిందా? తోడ్పడి ఉండవచ్చును.

పేతురు, భయపడినట్టున్నాడు బలవంతపెట్టబడ్డాడు. అతడు కత్తితీసి మల్కుయొక్క చెవిని నరికివేశాడు! ఈ ఖడ్గంను ఎలా ఉపయోగించాలో పేతురుకు తెలుసు దానిని ఎవరిమీద ఉపయోగించాలో కూడా తెలుసు (మల్కు, ఒక బానిస అధికారి కాదు). ఆయన ఇలా చెప్పుచున్నాడు, "నీవు మమ్మును చంపవచ్చు, కాని మీలో కొంతమంది కూడా చనిపోవుదురు." అతని కత్తిని పడవేయమని పేతురుతో యేసు చెప్పాడు మరియు నెమ్మదిగా మల్కు చెవిని అతికించి బాగు చేసాడు. (మత్తయి 26:51, 52; మార్కు 14:47; లూకా 22:50, 51; యోహాను 18:10, 11.)

యూదా స్థితిని సమీక్షించి అతడు చేసిన పాపములకు మనం దూరంగా ఉండాలి (మత్తయి 27:3-10). యేసును పట్టించ్చినందుకు తీసుకున్న డబ్బు (ముప్పది వెండి నాణ్యములు)ను తిరిగి ఇచ్చేసాడు; ఇప్పుడు అది అతనికి పనికిరానిది. అప్పగించినవాడు గర్వంతో తాను చేసిన చెడు పనిని గూర్చి హృదయంలో దుఃఖించాడు, కాని తాను చేసిన చెడును గూర్చి వినయముగా మారుమనస్సును పొందలేదు. ఆత్మహత్య చేసుకొన్నాడు.

యూదా అతని తప్పుని తెలిసికోగలిగాడు, కాని అతని రక్షకుని చూడలేకపోయాడు. అతను బయటకు వెళ్ళిపోయి తనకు తానే ఉరివేసుకొన్నాడు. ఎవ్వరూ అతనిని నరకలేదు (అపొస్తలుల కార్యములు 1:15-19). పాపమునకు భయంకరమైన ఫలితములు కలవు. అపరాధి "అతని స్వస్థలమునకు తిరిగి వెళ్ళాడు" (అపొస్తలుల కార్యములు 1:25) మరియు తిరిగి లేఖనములలో ఎక్కడా చెప్పబడలేదు. అతడు జన్మించియుండకుంటే బాగుండేది అని యేసు చెప్పాడు (మత్తయి 26:24; మార్కు 14:21)!

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*